పిచ్చిమొక్కలు తొలగించిన కలెక్టర్

ఎదులాపురం, ఆగస్టు 5 : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మావలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి తొలగించారు. జిల్లా పరిషత్ పాఠశాలకు గోడ, బోర్ మోటార్ సౌకర్యం, కరెంట్ ఫిటింగ్, డ్రైనేజీ వసతులు కల్పించాలని కలెక్టర్‌ను శ్రీకాంత్ రెడ్డి విన్నవించారు. స్పందించిన కలెక్టర్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు అందిస్తున్న మెనూను పరిశీలించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజలింగు, ఏఈవో గంగారెడ్డి, డీఆర్‌డీఏ అధికారులు, ఎంపీడీవో శోభ, పాఠశాల హెచ్ఎం సరోజ, ఏపీఎం శేఖర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఎదులాపురం, ఆగస్టు 5 : ఆదిలాబాద్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో తెలంగాణ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. మెడికల్ ఆఫీసర్ ఫరీదా బేగం, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాథోడ్ ప్రీతమ్ వయోవృద్ధులను పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది దారతి, నవీన్ కుమార్, వృద్ధులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ సీఐకి సన్మానం

ఎదులాపురం, ఆగస్టు 5 : ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన బీ సునీల్‌కుమార్‌ను సనాతన హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. తమ సమితి ద్వారా చేపట్టే కార్యక్రమాలను సీఐకి వివరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి మాధవ్, ఉపాధ్యక్షుడు రవీందర్, పరమేశ్వర్, ఆనంద్, అనిల్ పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఉద్యమిద్దాం

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్ సింగ్

ఎదులాపురం, ఆగస్టు 5 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలకై ఉద్యమిద్దామించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగన్‌సింగ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, కానీ అధికారంలోని వచ్చిన తర్వాత విస్మరించిందన్నారు. వెంటనే రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, ధరణి సమస్యలు, పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, నిరుద్యోగుల ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన రూ.12 వేల జీవనభృతిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటితో పాటు ఇతర డిమాండ్లతో నిర్వహించే ఆందోళనను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ మండల నాయకులు కోడెప సురేశ్, బుచ్చిరాం, నితిన్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మొక్క నాటుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ఉట్నూర్: మొక్క నాటుతున్న కలెక్టర్, ఐటీడీఏ పీవో

జైనథ్: సచ్ఛదనం-పచ్చదనంపై ర్యాలీ తీస్తున్న అధికారులు

బైంసా: మాట్లాడుతున్న ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ గౌరిశ్

ఖానపూర్: పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

ఇచ్చోడ: సుంకిడిలో మొక్కలు నాటుతున్న ఆర్డీవో వినోద్ కుమార్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, పచ్చదనాన్ని పెంచాలని అధికారులు, ప్రజాప్రతినిధుల సూచించారు. ఆదిలాబాద్, బేల, జైనథ్, బోథ్, ఇచ్చోడ. గుడిహత్నూర్, నేరడిగొండ, బజార్‌హత్నూర్, భీంపూర్, తాంసి, తలమడుగు, సిరికొండ, ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, నిర్మల్, సోన్, సారంగాపూర్, లక్ష్మణచాంద, బైంసా, కుంటాల, ముధోల్, తానూర్, కుభీర్, ఖానాపూర్, దస్తురాబాద్, మండలాల్లోని గ్రామాల్లో స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పలు గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా, దవాఖాన, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఇంద్రవెల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్, ఉట్నూర్ కుమ్రం భీం ప్రాంగణంలో కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా మొక్కలు నాటారు. ఆదిలాబాద్ టీచర్స్ కాలనీ కాలనీ శివాలయం ప్రాంగణంలో మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛదనం–పచ్చదనం కర పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జైనథ్‌లో మండల ప్రత్యేకాధికారి, జిల్లా మత్స్యశాఖాధికారి సాంబ శివరావ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, సిరికొండలో ఆర్డీవో వినోద్, నార్నూర్, ఇంద్రవెల్లిలో డీఆర్డీవో సాయన్న, ఉట్నూర్‌లో ఉద్యానవన అధికారి సందీప్ కుమార్, భైంసాలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ గౌరిశ్, ఖానాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,ఎంపీడీవోలు, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఏఎన్ఎం, మహిళా సంఘాలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

-నమస్తే నెట్ వర్క్

చర్యలు తీసుకోవాలి

ఎదులాపురం, ఆగస్టు 5 : షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఎస్సీ కాలనీలో నివాసం ఉండే దళిత మహిళపై థర్డ్‌డిగ్రీ ప్రయోగిస్తూ నేరం ఒప్పుకోవాలని చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ మాదిగ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసులు చిత్రహింసలు పెట్టి చితకబాదడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దళితులకు రక్షణ కల్పించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఐజీ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 5 : ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వీటిని పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో భుజంగ్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాసన సామర్థ అంచనాకు శిక్షణ

ముధోల్, ఆగస్టు 5: విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం అంచనాకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి మైసాజీ అన్నారు. బాసరలోని కాంప్లెక్స్ స్థాయి సమావేశంలో ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. నేషనల్ అచివ్‌మెంట సర్వే ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను అంచనా వేసి దాని ఆధారంగా జాతీయ స్థాయిలో ఒక రిపోర్ట్‌ను తయారు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌వో నర్సారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ఎదులాపురం, ఆగస్టు 5: ఇచ్చోడకు చెందిన భూమన్న, జాని మహారాష్ట్రలోని పాండర్‌క్వాడ వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంపై వస్తుండగా భరోజ్ చెక్ పోస్టు వద్ద కుక్కలు వెంటపడ్డాయి. వాహనం అదుపు తప్పి వారి కింద పడిపోయారు. తీవ్ర గాయాలైన వారిని 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించి రిమ్స్‌కు తరలించారు.

డీటీసీవో పోస్టు భర్తీ

ఎదులాపురం, ఆగస్టు 5 : జిల్లాలో 15 ఏళ్ల తర్వాత డీటీసీవో (జిల్లా క్షయవ్యాధి నియంత్రణాధికారి) ఆదిలాబాద్ పోస్టు భర్తీ చేశారు. ఇంతకాలం పాటు ఇన్‌చార్జి అధికారులతో నెట్టుకొచ్చారు. సాధారణ బదిలీల్లో భాగంగా టీబీ స్టేట్ ఎపిడామాలజిస్ట్‌గా పని చేస్తున్న డాక్టర్ సీ సుమలత ఆదిలాబాద్ డీటీసీవోగా బదిలీ అయ్యారు. సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నివారణ వైద్యురాలు ఎస్ సాయిప్రియా ఆమెకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో సమావేశమై పరస్పరం పరిచయాలు చేసుకున్నారు. అనంతరం జిల్లాలో టీబీ కార్యక్రమాలు చికిత్సలపై సమీక్షించారు.

7న సాహితీవేత్త సామల సదాశివ వర్ధంతి

ఎదులాపురం, ఆగస్టు 5: ఆదిలాబాద్‌లోని జడ్పీ సమావేశ మందిరంలో ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ప్రముఖ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సామల సదాశివ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు సామల రాజవర్ధన్ రచించిన సంగీత సౌరభాలు పుస్తకావిష్కరణ సభ ఉంటుందని, ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ రాజర్షి షా హాజరవుతున్నారని పేర్కొన్నారు. సాహిత్య ప్రేమికులు, కవులు, రచయితలు, కళాకారులు హాజరుకావాలని కోరారు.

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

జైనథ్, ఆగస్టు 5: అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అస్తక్ సుభాష్ డిమాండ్ చేశారు. ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలని సోమవారం మండలంలోని పార్డి(కే), పార్డి(బీ), ఆదిలాబాద్‌లోని ఆయా గ్రామాల ఎస్సీలతో కలిసి ఆదిలాబాద్ మండలంలోని తహసీల్ కార్యాలయాన్ని ముట్టడించారు. తహసీల్దార్‌కు పార్టీ శ్రేణులతో కలిసి ఆయన వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ పేర్లతో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు ధరమ్‌పాల్, గోవర్ధన్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవోను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్

బోథ్, ఆగస్టు 5 : బోథ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జీవన్ రెడ్డిని సోమవారం పంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మహేందర్, ఉప సర్పంచ్ కట్ట భూమేశ్, మాజీ వార్డు సభ్యులు గంగయ్య, పంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేరడిగొండ తహసీల్దార్‌గా ఎంఏ కలీం

నేరడిగొండ, ఆగస్టు 5 : నేరడిగొండ తహసీల్దార్‌గా ఎంఏ కలీం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సంతోష్ రెడ్డి నిజామాబాద్ బదిలీపై వెళ్లగా, నిజామాబాద్ జిల్లా కలీం నేరడిగొండకు వచ్చారు. ఆయనను కార్యాలయ సిబ్బంది ఆహ్వానించి సన్మానించారు.

విద్యార్థి పెండ్లికి ఉపాధ్యాయుల సాయం

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 5 : లక్కారం గ్రామానికి చెందిన సీపతి భవాని తల్లిదండ్రులు కరోనా వ్యాధి సోకి మృతి చెందారు. అనాథగా ఉన్న భవాని తన బంధువుల దగ్గర ఉంటుంది. భవానికి పెండ్లి నిశ్చయం కావడంతో అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆమెకు ఉపాధ్యాయులందరూ కలిసి రూ.10 నగదు అందజేశారు, భవాని బంధువులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆశన్న, వీరయ్య, శ్యాముల్ పాల్గొన్నారు.

తెర్వి కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి

ఎదులాపురం, ఆగస్టు 5 : ఆదిలాబాద్ మండలం ఖండాల తండా నివాసి రాథోడ్ బాదూర్ సింగ్ భార్య రాథోడ్ దేవక్ బాయి ఇటీవల మృతి చెందింది. సోమవారం తెర్వి కార్యక్రమనికి మాజీ మంత్రి జోగు రామన్న హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామార్శించారు. జోగు రామన్న వెంట మాజీ ఎంపీపీ గండ్రత రమేశ్, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, రాజు, మాజీ ఎంపీపీ సెవ్వ జగదీశ్, రాజన్న, నాయకులు నవతే శ్రీనివాస్ ఉన్నారు

తహసీల్దార్‌కు వినతి

తానూర్, ఆగస్టు 5 : ముదిరాజ్‌లను బీసీ (డీ) నుండి బీసీ(ఏ)లోకి మార్చాలని సోమవారం తహసీల్దార్ లింగమూర్తికి వినతి పత్రం ఇచ్చారు. ఇక్కడ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పున్నోడ్ సాయి, కమిటీ సభ్యులు యోగేశ్, పోశెట్టి, మల్లేశ్ ఉన్నారు.

విద్యార్థి రాసిన బుక్ ఆవిష్కరణ

నిర్మల్ అర్బన్, ఆగస్టు 5 : నిర్మల్‌లోని వాసవి వరల్డ్ పాఠశాలకు చెందిన మేదశ్రీ రాసిన పుస్తకాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఎనిమిదో తరగతి చదువుతున్న మేదశ్రీ తొలిసారిగా మై ఫేరి ఫ్రెండ్స్ అండ్ అదర్స్ పోయమ్ పుస్తకాన్ని రాసింది. పాఠశాల స్థాయిలో పుస్తకాలు రాసిన విద్యార్థినిని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జగదీశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శైలాజాయ్‌సన్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఆగస్టు 5 : ముధోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న 78 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు, సోలంకి భీంరావ్, పండిత్ రావ్, శ్రీనివాస్, మల్లేశ్ పాల్గొన్నారు.

బీసీల సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలి

కుభీర్, ఆగస్టు 5 : హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు(ధర్నాచౌక్)లో బీసీ జేఏసీ అధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే సత్యాగ్రహ దీక్షలో అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ హక్కుల సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుంకెట పోశెట్టి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుప్పాల పీరాజీ పిలుపునిచ్చారు. సోమవారం కుభీర్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రేవంత్‌రెడ్డి సర్కారు ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన మాటకు కట్టుబడి స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఆతర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అలా చేసేందుకు ప్రయత్నిస్తే బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. బోడిగం సాయినాథ్, శ్రీకరం దత్తాత్రి, గజ్జారాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు

భైంసా, ఆగస్టు 5: భైంసాలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో సోమవారం మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్‌ను శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాలు, అన్ని మతాలను సమానంగా చూసిన శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. తనవంతు కమిటీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఇక్కడ కమిటీ గౌరవాధ్యక్షుడు సుదర్శన్ పటేల్, డాక్టర్ రామకృష్ణ గౌడ్, కౌన్సిలర్లు సిందే కపిల్, నాయకులు రావుల పోశెట్టి, దిలీప్, చందులాల్ ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

తానూర్, ఆగస్టు 5 : ముదిరాజ్‌లను బీసీ (డీ) నుండి బీసీ(ఏ)లోకి మార్చాలని సోమవారం తహసీల్దార్ లింగమూర్తికి వినతి పత్రం ఇచ్చారు. ఇక్కడ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పున్నోడ్ సాయి, కమిటీ సభ్యులు యోగేశ్, పోశెట్టి, మల్లేశ్ ఉన్నారు.

విద్యాసామర్థ్యాల పెంపుదలకు కృషి చేయాలి

ఎదులాపురం, ఆగస్టు 5 : ఉపాధ్యాయులు విద్యాసామర్థ్యాల పెంపుదలకు కృషి చేయాలని డీఈవో ప్రణీత అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నంబర్-2లో ఆదిలాబాద్ (అర్బన్), మావల మండలాలల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని కోరారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుమ్మ లచ్చిరాం, సెక్టోరియల్ అధికారి శ్రీకాంత్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జావలిన్ త్రో పోటీలు

ఎదులాపురం, ఆగస్టు 5 : 3వ జాతీయ స్థాయి జావలిన్ త్రో సందర్భంగా ఆదిలాబాద్ రూరల్ మండలం చాంద(టీ) జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి జావలిన్ త్రో పోటీలను జిల్లా గిరిజన క్రీడాల అధికారి పార్థసారథి ప్రారంభించారు. కార్యక్రమంలో చాంద(టీ) మాజీ సర్పంచ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ,పీడీ రాజేశ్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

ఎదులాపురం,ఆగస్టు 5 : ఇటీవల ఆదిలాబాద్ వన్‌టౌన్ సీఐగా సునీల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వచ్చిన సీఐని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, కౌన్సిలర్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కలిసిన వారిలో కౌన్సిలర్లు పండ్ల శ్రీను, కొండ గణేశ్, పందిరి భూమన్న, నాయకులు సంజయ్, యోగేశ్ ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

కుభీర్, ఆగస్టు 5: కుష్టి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా తోట సంజీవ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అతడిని గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది శాలువాతో సన్మానించారు. శ్రీనివాస్, లింగం, పోతన్న, ఉల్చ ప్రవీణ్, గజ్జారాం పాల్గొన్నారు.

హెచ్ఎంకు సన్మానం

దస్తురాబాద్, ఆగస్టు 5 : రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు, ఉపాధ్యాయుడు కోట వేణు ఇటీవల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మండల అధికారులు, నాయకులు గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంపీడీవో రమేశ్, డాక్టర్ నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

బోథ్, ఆగస్టు 5 : చింతల్‌బోరి పంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్‌ను సోమవారం గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో డిగోడే విష్ణు, సోమనాథ్ పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో తనిఖీలు

బోథ్, ఆగస్టు 5 : బోథ్‌లోని మెడికల్ షాపులను సోమవారం జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత తనిఖీ చేశారు. షాపుల్లో మందుల నిలువలు, తయారి తేదీ, ఎక్స్‌పైరీ తేదీ, లాట్ నంబర్‌ను ఆన్‌లైన్ ద్వారా పరిశీలించారు. మందుల అమ్మకం సమయంలో స్లిప్పులను క్షుణ్ణంగా పరిశీలించాకే విక్రయించాలని ఆదేశించారు.

మద్యం దుకాణంలో చోరీ

నిర్మల్ అర్బన్, ఆగస్టు 5 : నిర్మల్‌లోని జాతీయ రహదారి పక్కనే శివాజీ చౌక్‌లోని శ్రీ వైన్స్‌లో దొంగతనం జరిగింది. దుండగులు షటర్ తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. కౌంటర్‌లోని రూ.40 వేల నగదు, మద్యం సీసాలను ఎత్తుకెళ్లారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడికి చేరుకున్న క్లూస్ టీం సిబ్బంది సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాం

దిలావర్‌పూర్, ఆగస్టు 5: పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సోమవారం న్యూలోలం గ్రామంలో స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అక్కడి నుంచి సెగ్రిగేషన్ షెడ్డు వద్దకు వెళ్లి పంచాయతీ సంపదను సృష్టించే వర్మీకంపోస్టును పరిశీలించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయ పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను మహిళా సంఘాలతో కలిసి తొలగించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించి దానిని గురించి వివరించారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఎంహెచ్‌వో రాజేందర్, ఎంపీడీవో అరుణరాణి, ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్యామ్‌కుమార్, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో దివ్యరెడ్డి, ఐకేపీ ఏపీఎం సులోచనరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రసన్నకుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఈజీఎస్ క్షేత్రస్థాయి సిబ్బంది, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎన్ఏఎస్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ

సారంగాపూర్, ఆగస్టు 5 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం జాతీయ సాధన సర్వే(ఎన్ఏఎస్) 2024పై ఒక రోజు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. నవంబర్ నెలలో జరుగబోయే ఎస్ఏఎస్ పరీక్షకు ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని ఎంఈవో మధుసూదన్ పేర్కొన్నారు. ఎన్ఏఎస్‌లో పలు అభ్యసన సామర్థ్యాలు, పరీక్షాంశాలు ఏవిధంగా నిర్వహించాలో, రాష్ట్రంలో ప్రగతిని మెరుగు పరిచే లక్ష్యంతో పని చేయాలన్నారు. ఈ శిక్షణలో మండల నోడల్ అధికారి జనార్దన్, పాఠశాల ఇన్‌చార్జి రమేశ్, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 5 : నిర్మల్‌లోని బాష్యం పాఠశాలకు చెందిన రాంచరణ్ తెలంగాణ అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రశాం